జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :207 పేజీలు 8 వెల : 5 బుధవారం 09 ఏప్రిల్ 2025






# మెగా డీఎస్సీకి ఏర్పాట్లు చేయండి

**విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణల అమలును జూన్ నాటికి పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.**

**ఆగస్టులో విద్యా మంత్రుల కాంక్లేవ్**

**విద్యాశాఖ సమీక్షలో మంత్రి నారా లోకేశ్**

అమరావతి: విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణల అమలును జూన్ నాటికి పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డీఎస్సీ, పది, ఇంటర్మీడియట్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పనపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డీఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలి. పది, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల విడుదలకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన 'మనమిత్ర' యాప్‌లోనూ ఫలితాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆగస్టులో వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌ను రాష్ట్రంలో నిర్వహించేందుకు కేంద్ర మంత్రి ఇప్పటికే అంగీకారం తెలిపారు. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయాలి' అని ఆదేశించారు. బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలిజీఓ-117కు ప్రత్యామ్నాయ జీఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలి. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలి. టీచర్ల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి. అమరావతిలో కేంద్రీయ గ్రంథాలయం, శిక్షణ అకాడమీ, మ్యూజియం నిర్మాణాలకు ఏర్పాట్లు చేయాలి' అని సూచించారు. వేసవి సెలవులో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లోని టీచర్ల బదిలీలను పూర్తి చేసేందుకు మంత్రి అంగీకారం తెలిపారు. ఏయూ శతాబ్ది ఉత్సవాల ప్రారంభం 26న

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మంత్రి లోకేశ్ సూచించారు. శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, వర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఉపకులపతి రాజశేఖర్‌తో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..'ఉత్సవాల నిర్వహణకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తాం. క్యూఎస్ ర్యాంకింగ్‌లో వర్సిటీ టాప్-100లో స్థానం పొందడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. త్వరలోనే వర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేస్తాం' అని తెలిపారు. వర్సిటీ శతాబ్ది ఉత్సవాలు ఏడాదిపాటు కొనసాగుతాయని, ప్రారంభ వేడుకను ఏప్రిల్ 26న నిర్వహిస్తున్నామని మంత్రికి వీసీ చెప్పారు. వర్సిటీ విజన్‌ను వీసీ వివరించారు.

# రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు



**పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలు**

**రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.**

**రాప్తాడులోలింగమ్మ కుటుంబానికి జగన్ పరామర్శ**

అనంపతురం,:రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచనల ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతలు దిగజారా యి.. మొత్తం రెడ్‌బుక్ పరిపాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎంత భయపెట్టినా.. ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచింది.. అయితే, వైసీపీ గెలిచినచోట్ల చంద్రబాబు హింసను ప్రోత్సహిస్తున్నా రని ఆరోపించారు.రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లికి వెళ్లిన

మిగతా 2లో



# శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

**71 శాతం పనులు పూర్తి కావచ్చాయి**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**విజయనగరం:** భోగాపురం ఎయిర్ పోర్ట్ త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకుని రావడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 71 శాతం పనులు అయ్యాయని తెలిపారు. మట్టి పనులు వందశాతం, రన్ వే 97శాతం, ట్యాక్సీ వే 92శాతం,-టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఏటిసి 72 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం చేశామని చెప్పారు. ఎయిర్ పోర్ట్‌కు యాక్సిస్ రోడ్లు కూడా 37 శాతం పూర్తయ్యాయని చెప్పారు. తొమ్మిది నెలల్లో 29 శాతం నుంచి 71 శాతానికి తీసుకు వచ్చామన్నారు. త్వరలో దేశవ్యాప్తంగా మూడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయని.. అందులో భోగాపురం ఒకటి కావటం గర్వకారణమని చెప్పుకొచ్చారు. త్వరలో తాజ్ సంస్థ హోటల్ నిర్మాణం చేయనుందని తెలిపారు. 3.8 కిలోమీటర్ల మేర పెద్ద రన్ వే నిర్మాణం భోగాపురంలో జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ పనులు

మిగతా 2లో

# వలంటీర్లను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

అరకు:వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామనిడిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదన్నారు. సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని గత ప్రభుత్వం నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు-తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తిని, వాలంటీ-ర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా



కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. ఇకపోతే తన పర్యటనలో గిరిజనులు గంజాయి సాగు జోలికి వెళ్లొద్దని అన్నారు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది. మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేము పని చేస్తాం. తప్పు

జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన,

వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను. అడవి బిడ్డల ప్రేమ, అభిమానం నా మనసుకు ఎప్పుడూ తాకుతూనే ఉంటుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి

శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ ఎస్.దొన్ను దొర, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.



2లో..

## మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

**టీచర్ పోస్టుల సిబిఐ విచారణ అవసరం లేదని వెల్లడి**



2లో..

## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

## పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం

# వ్యతిరేకం

**జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు**

**మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి**

**పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు**

**కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం**



2లో..

**బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు.**

# అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**




**న్యూఢిల్లీ:** వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడింది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది. పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ-వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు-ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది. తరవాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.

ఉదయం

# పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

అహ్మదాబాద్: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్య్రోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు.బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ-పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్య్రోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు.

దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్య్ర సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

న్యూఢిల్లీ: మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరటనిచ్చింది. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన కొన్నింటిని సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అదనపు టీచర్ పోస్టుల సృష్టి కోసం బెంగాల్ కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సీబీఐ దర్యాప్తు అవసరం లేదని పేర్కొంది. నిపుణుల కమిటీతో చర్చలు జరిపిన తర్వాత విద్యాశాఖ అదనపు పోస్టులను సృష్టించిందని.. ఇందుకు గవర్నర్ ఆమోదం లభించిందని పేర్కొంది. అప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. 25,753 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల నియామకానికి సంబంధించిన ఇతర అంశాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు- గ్రూప్ సీ, గ్రూప్ డీ స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. అయితే, 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్ మెంట్ లెటర్లు సైతం అందించారు. ఖాళీల ఉన్న సంఖ్య కంటే ఎక్కువ మందిని నియమించడం పై వివాదం చెలరేగింది. ఉద్దేశపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమంగా నియామకాలు చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు 2016 నాటి ఆ నియామక ప్రక్రియ చెల్లదంటూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో అధికారుల పాత్ర, అవకతవకలపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. దీనిపై బెంగాల్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సీబీఐ దర్యాప్తుపై స్టే విధించింది. అయితే, ఇప్పటికే 25,753 మంది టీ-చర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు ఇటీ-వల తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

సంతృప్తిగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామివారి ఆలయంపై ఇటీవల

ఎగిరిన విమానాలు తమ శాఖకకు చెందినవి కాదని.. ఆ విమానాలు రక్షణ శాఖకు చెందినవన్నారు. వారితో సంప్రదించి మరోసారి ఆలా జరగకుండా చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

కాగా.. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు అని నామాకరణం చేశారు. జీఎమ్మార్ సంస్థ మొదటి విడత కింద రూ.4,650 కోట్లతో భోగాపురం విమానాశ్రయ పనులు చేపట్టింది. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఆ సంస్థ ప్రకటించినప్పటికీ జనవరి నాటికే పూర్తి చేయించాలన్ దృఢనిశ్చయంతో ఉంది ప్రభుత్వం. మొత్తం 2203 ఎకరాల్లో భోగాపురం పనులు చేపట్టాగా.. అదనంగా మరో 500 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని జీఎంఆర్ కోరగా అందుకు సర్కార్ అంగీకారం తెలిపింది.



భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటు-లోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి ఎంతగా ఉపయోగపడుతుందనేది ప్రభుత్వ ఆలోచన. ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర అభివృద్ధిగా ఊతంగా నిలువనుంది. అలాగే విమానాశ్రయం రహదారి కోసం భోగాపురం మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో 60.8 ఎకరాలను సేకరించారు. ఎన్‌హెచ్ 16 నుంచి విమానాశ్రయం వరకు అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.

# రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు

మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇటీవల హత్యకు గురైన వైసీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు.. అసలు ఏం జరిగింది.. ఎంత మంది వచ్చారు.. ఎవరెవరిపై దాడి చేశారు.. లాంటి విషయాలపై ఆరా తీశారు.. లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చారు.. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్కార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు.. రాప్తాడులో జరిగిన ఘటన బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని సూచించారు.. అయితే, చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని తెలిపారు.. ఏపీలో ఎక్కడా శాంతి భద్రతలు లేవు.. ఎన్నికలు జరిగిన 57 స్థానాల్లో టీడీపీకి బలం లేదు.. అయితే, చంద్రబాబు ఎన్ని ప్రలోభాలు పెట్టినా 39 స్థానాల్లో వైసీపీ గెలుపొందిందన్నారు.. టీడీపీకి అనుకూలంగా లేదని 7 చోట్ల ఎన్నికలు వాయిదా వేయించారని ఫైర్ అయ్యారు.. రామగిరిలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలను వైసీపీ గెలిచింది.. అయినా.. టీడీపీ నేతలు ఎంపీపీ కోసం ప్రయత్నించి విఫలం అయ్యారన్నారు.. ఈ ఘటన తర్వాత 20 మంది దాడి చేసి లింగమయ్యను హత్య చేశారని ఆవేదన వెలిబుచ్చారు..



లింగమయ్య హత్య కేసులో కేవలం ఇద్దరిపైనే కేసులు పెట్టారు.. మరి, ఎస్ఐ సుధాకర్‌పై ఎందుకు చర్యలు తీసుకోరని నిలదీశారు.. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర తీసుకుని కేసును బిల్డప్ చేశారు.. అసలు నిందితుల్ని వదిలేసి తూతూ మంత్రంగా ఇద్దరిపై కేసులు నమోదు చేశారని మండిపడ్డారు వైఎస్ జగన్.. పోలీసులే ఇష్టం వచ్చిన స్టేట్‌మొత్తం రాసుకొని.. చదువురాని లింగమయ్య భార్యతో వేలిముద్ర తీసుకున్నారని విమర్శించారు.. బేస్ బాల్ బ్యాట్‌తో కొట్టి చంపారు.. ఈ విషయాన్ని పోలీసులు ఎక్కడా ప్రస్తావించలేదు.. చిన్న కర్రలతో కొట్టారని.. కేసును

తప్పుదారి పట్టించేలా రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. సాక్షులను కూడా నిందితులకు సంబంధించిన వారిని తీసుకోవడం దారుణమైన విషయం అన్నారు.

# తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ: తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు

**బిల్లులు తొక్కి పెట్టడం పట్ల తీవ్ర అసహనం బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద ఊరట**



అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని

ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు- తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

# 2029లో పులివెందులలో టీడీపీ దే విజయం

**పులివెందుల, ఉదయం న్యూస్**

మా ప్రభుత్వంలో కక్షసాధింపులకు తావేలేదు
నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
కుప్పంతో సమానంగా పులివెందులకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పసుపు జెండా ఎగరాలి.
మహానాడును విజయవంతం చేద్దాం
ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
తెలుగు తమ్ముళ్లకు ఇన్చార్జి మంత్రి పిలుపు





పులివెందుల 2029 సాధారణ ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ విజయం సాధించడం తథ్యమని, రానున్న స్థానిక సంస్థల్లోనూ పసుపు జెండా రెపరెపలు ఖాయమని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్..సవిత ధీమా వ్యక్తంచేశారు. పులివెందులలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో టీడీపీ కార్యకర్తల నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, పులివెందుల టీడీపీ కార్యకర్తల పోరాటం తిరుగులేనిదన్నారు. 2019 ఎన్నికల్లో ఒక్కసారి ఛాన్స్ అంటూ బ్రతిమాలిడిన జగన్ కు పులివెందులలో 93 వేల మెజార్టీ వస్తే...2024 నాటికి 60 వేలకు తగ్గిపోయిందన్నారు. ఈ మెజార్టీ టీడీపీ ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారెందరికో వచ్చిందన్నారు. 2029 ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదని, అభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా కాంట్రాక్టర్లందరూ బిల్లులు చెల్లించామన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్, టీడీపీ నాయకులు, సానుభూతి పరులు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదన్నారు.

పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి:
అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు కుప్పం, పులివెందులను వేర్వేరుగా చూడడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలను కుప్పం మాదిరిగానే అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుదాం.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటుదామని ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మంత్రి పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, పేదోడి ఆకలి తీర్చామన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకున్న విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.15 వేల చొప్పున్న ఇవ్వబోతున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు అందజేయబోతున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

మహానాడును విజయవంతం చేద్దాం:
కోటీ రెండు లక్షలకు పైగా కార్యకర్తల బలం టీడీపీ సొంతమని మంత్రి సవిత తెలిపారు. ఆస్తులు, ప్రాణాలు కోల్పోయినా తెలుగు తమ్ముళ్లు తమ భుజాన ఉన్న పసుపు జెండాను దించకుండా టీడీపీని విజయ.తీరాలకు చేరుస్తున్నారన్నారు. అందుకే ఏ పార్టీలోనూ దక్కని గౌరవం టీడీపీలో కార్యకర్తలకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేశ్. కార్యకర్తలకు అండగా నిలుస్తూ, జీవిత బీమా సౌకర్యం కల్పించారన్నారు. వారి కష్ట సుఖాలకు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. పార్టీ, ప్రభుత్వ పదవుల కేటాయింపులో నిజమైన కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాబోయే మహానాడు.ను కడపలో నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు కడపకు రానున్నారని, వారందరికీ సంతృప్తి గొలిపేలా సేవలందించాలని మంత్రి సవిత కోరారు. కడప జిల్లా తెలుగు తమ్ముళ్లంతా ఐక్యంగా మహానాడుకు విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సమస్యలను పరిష్కరించుకుంటాం: మంత్రి సవిత.
పార్టీలో చిన్న చిన్న సమస్యలున్నాయని, ప్రతి కుటుంబంలోనూ, ప్రతి పార్టీలోనూ ఇటువంటివి సహజమేనని మంత్రి సవిత తెలిపారు. ఆ సమస్యలను కూర్చొని పరిష్కరించు.కుంటామన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని, ఫోన్ ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని సంప్రదించొచ్చునని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి, శాసన మండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి సహా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడు కోసం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడపలో మే నెలలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కోసం సోమవారం నాలుగు చోట్ల స్థలాలు పరిశీలించారు ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మే 28 29 30 తేదీలలో తెలుగుదేశం పార్టీ మహానాడు జరుగుతుంది ఇందుకోసం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్ రాంప్రసాద్ రెడ్డి సవితమ్మ ఉమ్మడి కడప జిల్లా ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్ యాదవ్ నంద్యాల వరదరాజుల రెడ్డి చైతన్య రెడ్డి జమ్మలమడుగు పార్టీ ఇంచార్జి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి బద్వేలు టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రాములోరి కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

**ఒంటిమిట్ట, ఏప్రిల్ 08:(ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఏర్పాట్లపై మంగళవారం మంత్రుల బృందం పరిశీలించారు. ఈనెల 11వ తేదీ ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కళ్యాణం సందర్భంగా ఒంటిమిట్టలో మంత్రులతో కూడిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహచర మంత్రులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీలు రాంభూపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రుల బృందానికి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయ అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి మంత్రులను స్వామివారి చెంతకు తీసుకెళ్లారు. అనంతరం అర్చక స్వాములు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి గుడి యొక్క విశిష్టత గురించి మంత్రులకు వివరించారు. ఈనెల 11వ తేదీ ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కళ్యాణం సందర్భంగా ఒంటిమిట్టలో మంత్రులతో కూడిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహచర మంత్రులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీలు రాంభూపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రుల బృందానికి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయ అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి మంత్రులను స్వామివారి చెత్తకు తీసుకెళ్లారు.

# ఆసియాలోనే అతి పొడవైన 'హంద్రీనీవా' కాలువ పూర్తితోనే రాయలసీమ రతనాల సీమ

**ఉదయం న్యూస్**



**ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**జూన్ 10కల్లా పూర్తి చేసేందుకు శరవేగంగా పనులు - మంత్రి నిమ్మల**
2024 జూన్ లో ప్రమాణస్వీకారం చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంవత్సరం తిరక్కుండానే హంద్రీనీవా పనులు పూర్తి చేయాలనుకోవడం రాయలసీమ పట్ల అనుకున్న చిత్తశుద్ధికి నిదర్శనం.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హంద్రీనీవాకు సంబంధించి ప్రధాన కాలువ, అనుబంధ కాలువలు కలిపి 700 కిలోమీటర్ల పొడవున 9 నెలల కాలంలో పనులు శరవేగంగా పూర్తి చేస్తుండటం సరికొత్త రికార్డ్ .వైసిపి ప్రభుత్వం 20 20 జూన్ నాటికి హంద్రీనీవా పూర్తి చేస్తామని వర్క్ ఆర్డర్లు ఇచ్చి, టెండర్లు పిలిచి, ప్రగల్భాలు పలికి తట్ట మట్టి కూడా తీయలేదు
హంద్రీనీవా కాలువకు సంబంధించి చంద్రబాబు హయాంలో ఏర్పాటుచేసిన 3850 సామర్థ్యం ఉన్న మోటార్లను కూడా వైకాపా ప్రభుత్వం వాడుకోలేకపోయింది.

రాయలసీమను రతనాల సీమ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. హంద్రీనీవా పనుల పరిశీలనార్థం మంగళవారం పత్తికొండ నియోజకవర్గం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. పనుల ప్రగతిని, శరవేగంగా జరుగుతున్న తీరును విలేకరులకు కూడా చూపించారు.

ఆసియాలోనే అతి పొడవైన హంద్రీనీవా మెయిన్ కెనాల్ ఈ ఏడాది జూన్ 10వ తేదీకి పూర్తి చేయాలన్న లక్ష్యంతో రేయింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్న తీరును ఆయన వివరించారు.

ప్రతిష్టాత్మక హంద్రీనీవా మెయిన్ కెనాల్ పొడవు 565 కిలోమీటర్లు గా, ఎత్తు 392 మీటర్లగా ఆయన విశదీకరించారు. రాష్ట్రంలోని పోలవరం తదితర ఏడెనిమిది ప్రధాన ప్రాజెక్టులలో హంద్రీనీవాను చేర్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. అందువల్లనే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 3240 కోట్లు హెచ్ఎన్ ఎస్ఎస్ కు కేటాయించి రాయలసీమపై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.. హంద్రీనీవా పూర్తి చేయడం ద్వారా మెయిన్ కెనాల్ ఆయ కట్టు పరిధిలోని అన్ని నియోజకవర్గ చెరువులను వాగులను నింపవచ్చని తద్వారా భూగర్భ జల సంపద అపారంగా పెరుగుతుందన్నారు. ఉదాహరణకు పత్తికొండ నియోజవర్గంలో 70 చెరువులు ఉన్నాయి. ఈ చెరువులన్నిటిని నింపితే 70 కిలోమీటర్ల మేర భూగర్భ జల సంపద పెరిగి భూములన్ని సస్యమలమవుతాయి అన్నారు. అలా కాకుండా ప్రధాన కాలువకే పరిమితమైతే కాలువకు ఇరువైపులా అటు అర కిలోమీటరు , ఇటు అర కిలోమీటరు మాత్రమే భూగర్భ జల వనరులు విస్తరిస్తాయన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా కాలువ లైనింగ్ పనులకు వైకాపా నేతలు అడ్డు చెప్పడం, అర్థరహిత ఆరోపణలు చేయడం, అబద్ధాలు చెప్పడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని మంత్రి దుయ్యబట్టారు. రాష్ట్ర చరిత్రలో రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయని ద్రోహం, అన్యాయం జగన్మోహన్ రెడ్డి చేశాడని మంత్రి రామానాయుడు ఎద్దేవా చేశారు.

గత టిడిపి పాలన, గడచిన ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాయలసీమకు సంబంధించి బడ్జెట్ కేటాయింపుల గణాంకాలను మంత్రి రామానాయుడు తులనాత్మకంగా వివరించి రాయలసీమకు జగన్ చేసిన అన్యాయాన్ని ఎండగట్టారు. 2014 -19 టీడీపీ పాలనలో హంద్రీనీవాకు 4000 కోట్లు ఖర్చు పెడితే వైసిపి ఐదేళ్ల పాలనలో కేవలం 500 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన సంగతిని నిమ్మల గుర్తు చేశారు.

నాడు టిడిపి హయాంలో హంద్రీనీవా ఫేజ్ 1 లో 84 శాతం పనులు , ఫేజ్ 2లో 75 శాతం పనులు జరిగాయన్నారు. అలాగే రాయలసీమ ప్రాజెక్టులకు గత టిడిపి ప్రభుత్వం ఐదేళ్లలో 12411 కోట్లు కేటాయిస్తే , గడచిన ఐదేళ్ల వైకాపా కాలంలో కేవలం 2011 కోట్లు మాత్రమే విదిల్చి నట్లు నిమ్మల విమర్శించారు.



స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు, ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు

# మొక్కజొన్న రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 08**

: పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం దొండపాడు గ్రామంలో అకాల వర్షంతో పొలం కల్లాల్లో తడిసిన మొక్కజొన్నలు తడిసిన మొక్క జొన్నను పంటను అధికారులతో కలిసి పరిశీలించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం తో రైతు నష్టపోవటం బాధాకరమని కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటాం గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ అకాల వర్షం రైతులకు తీరని నష్టం చేసింది సీఎం దృష్టికి కూడా తీసువెళ్లి అధికారులతో చర్చించి మార్క్ ఫెడ్ ద్వారా తడిసిన మొక్క జొన్నను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కూటమినేతలు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం కాశి నాయన మండలం భారీ ఈదురు గాలులు, అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మంగళవారం పరిశీలించారు ఇటుకులపాడు, సావి శెట్టిపల్లెలో పర్యటించిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి అక్కడ కూలిన అరటి తోటలు పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం వీచిన గాలివానకు కాశి నాయన మండలంలోని అరటి తోటలు ధ్వంసమయ్యాయి. నిండు కాపుతో ఉన్న చెట్లన్ని నేల పాలు కావడంతో రైతుల వేదన అరణ్య రోదనగా మారింది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోకపోవడం మరింత బాధ కలిగేస్తుందని రైతులు వాపోయారు. గాలులు వర్షాలకు ఇటుకుల పాడు పలు గ్రామాల్లో రైతులు విలవిలలాడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి గారు పర్యటించారు దెబ్బతిన్న తోటలను పరిశీలించారు వారి బాధలను ఆలకించారు అండగా ఉంటామని ధైర్యం నింపారు ప్రభుత్వం తరపున పరిహారం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రైతులలో భరోసా నింపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, జిల్లా సెక్రెటరీ యాక్టివేట్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,సర్పంచ్ శేషయ్య, కృష్ణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి,బాలయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి గ్రామస్తులు రైతులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఒంటిమిట్ట కళ్యాణ వేదికను పరిశీలించిన పోలీస్ ఉన్నతాధికారులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు కళ్యాణక వేదిక వద్ద డిఐజి కొయ్య ప్రవీణ్ ఆధ్వర్యంలో సభా వేదికను మంగళవారం కర్నూలు పోలీస్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వారి సిబ్బంది పరిశీలించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఈనెల 11వ తేదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు వస్తున్నందున ఈ పరిశీలన జరిగింది

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# కియా పరిశ్రమలో భారీ చోరీ

ఏకంగా 900 కార్ల ఇంజిన్లు మాయం?

శ్రీ సత్య సాయి జిల్లా, ఉదయం న్యూస్




శ్రీసత్యసాయి జిల్లా పెనుగొండ మండలంలో భారీ చోరీ జరిగింది జిల్లాలోని యర్రమంచి పంచాయతీ పరిధిలో ఉన్న కియా పరిశ్రమలో సుమారు 900 కార్ల ఇంజిన్లు మాయమయ్యాయి. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మార్చి 19న ఈ ఘటనపై కియా యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కియా ప్రతినిధులు అధికారికంగా ఫిర్యాదు చేసిన తర్వాత పోలీసులు విచారణ ప్రారంభించారు. విచారణ కోసం పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దర్యాప్తు చేస్తోంది. కియా పరిశ్రమకు కంటైనర్ల ద్వారా కార్ల ఇంజిన్లు వస్తుంటాయిఈ క్రమంలో చోరీ జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వాట్సాప్ గ్రూపుల్లోకి పోలీసులు.?

గ్రామాల నుంచి నగరాల్లోని వార్డుల దాకా

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రజలు ఏమనుకుంటున్నారో తెలియాలి ప్రభుత్వం ఆదేశం రంగంలోకి ఇంటెలిజెన్స్ మన ప్రభుత్వం గురించి పనితనం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు, మనకు వ్యతిరేకంగా ఎవరెవరు పోస్టులు పెడుతున్నారు, వాళ్లను కట్టడి చేయడం ఎలా గ్రామాల్లో మన పార్టీ పరిస్థితి ఎలా ఉంది? తక్షణమే తెలుసుకోండి. అని సీఎం రేవంత్‌రెడ్డి సహా ప్రభుత్వ పెద్దలు అలా ఆదేశించారో లేదో.. నిఘా వ్యవస్థ ఇలా రంగంలోకి దూకినట్టు తెలిసింది. బుజ్జ గిస్తారో భయపెడతారో, ఎలా దారిలోకి తెచ్చుకుంటారో తెలియదు. గ్రామాల నుంచి, మండలం, జిల్లా స్థాయి వరకు వాట్సాప్ గ్రూపుల్లో మన సిబ్బంది ఉండాలె. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నదో ఎప్పటికప్పుడు సమాచారం అందించాలె. మీ కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది, అంటూ కిందిస్థాయి హోంగార్డు, కానిస్టేబుళ్ల వరకూ ఉన్నతాధికారుల నుంచి స్పష్టమై న ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది. ఇప్పటికే స్టేషన్ల పరిధిలోని గ్రామాల పై కానిస్టేబుళ్లు, హోంగార్డులు వాట్సాప్ గ్రూపుల వేటలో నిమగ్నమైనట్టు తెలిసింది.

అన్నా మీ గ్రూప్‌లలో యాడ్ చేయండి.గ్రామాల నుంచి ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కు వస్తే, మీ గ్రామంలో ఎన్ని వాట్సాప్ గ్రూపులు ఉండొచ్చు. పార్టీల గ్రూపులు, ఊరి అభివృద్ధి గ్రూపులు, కులాల వారీగా, మతాల వారీగా, యూత్ గ్రూప్ లు, ఇంటిపేర్లతో ఉన్న గ్రూపులు, దావత్‌ల గ్రూపులు ఎన్ని ఉన్నాయి, వాటి అడ్మిన్‌లు ఎవరు కొంచెం వివరాలు చెప్పండన్నా వాటిల్లో మమ్మల్ని కూడా యాడ్ చేయండి. అంటూ పోలీసులు గ్రామాలు, పట్టణస్థాయి, రాష్ట్రస్థాయి గ్రూపు ల్లో ఏమేం జరుగుతున్నదో తెలుసుకునే బాధ్యతను ఆయా స్టేషన్ల పరిధిలోని కానిస్టేబుళ్లు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది భుజాన వేసుకున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో త్వరగా చేరడానికి మండలస్థాయి, గ్రామస్థాయిలోని కాంగ్రెస్ నాయకుల సహకారం తీసుకోవాలని పరోక్షంగా ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది.

టార్గెట్ 3 లక్షల గ్రూపులు:తెలంగాణలో 12,848 గ్రామాలు ఉండగా వాటికి ఆవాస గ్రామాలు కలిపి 13వేల పైచిలుకు ఉన్నాయి. వీటిల్లో ఒక్కో గ్రామంలో కనీసం విలేజ్ గ్రూపు 1, కులాల వారీగా 8, పార్టీల గ్రూపులు 4, మతాల వారీగా 2, ఇంటిపేరిట 5–10, దావత్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్ 2–5 వరకు మొత్తంగా 20 వాట్సాప్ గ్రూప్‌లున్నాయి. ఇక నగరాలు, మండలాలు, జిల్లా కేంద్రాల్లోని వార్డుల వారీగా గ్రూపులు, నిరుద్యోగుల గ్రూపులు, విద్యా సమాచారం గ్రూపులు, జర్నలిస్టుల గ్రూపులు, దినపత్రికల గ్రూపులు, ఆఖరికి డ్రంక్ అండ్ డ్రైవ్ గ్రూపులు మొత్తం కలిపితే. సుమారు 5.50 లక్షల పైగానే ఉంటాయని పోలీసుశాఖ అంచనాకు వచ్చినట్టు సమాచారం. వీటిల్లో కనీసం 3 లక్షల గ్రూపుల్లోని సమాచారం హెడ్ ఆఫీసుకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే ఇందుకు ప్రత్యేకంగా ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ పెద్దలు నిర్దేశించినట్టు తెలిసింది.

# యువత ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్స్.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




అభిమానుల ప్రాణాలు తీస్తున్న స్టార్లు విచ్చల విడిగా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం మనుషుల ఉసురు తీసు కుంటుంది. ఈ సైతాన్‌ని అందంగా తయారు చేసి తమ అభిమాన తారలే వాళ్ల అభిమానుల ప్రాణా లపై ఉసిగొల్పుతున్నారు.

ఒక మనిషికి ముఖ్యంగా తమను అభిమానించే వాళ్ల ప్రాణాలను తీసేంత రాక్షసత్వం ఎక్కడి నుంచి వస్తుంది, అంత రాక్షసత్వా నికి పాల్పడిన చాలా నార్మ ల్‌గా ఎందుకు నవ్వుతున్న మొహంతో కనిపిస్తున్నారు. ఇన్ఫుయెన్సర్ అంటే మరణాన్ని ఇన్ఫుయెన్స్ చేయడమా? నిజంగానే వాళ్లకు బెట్టింగ్ యాప్స్‌పై అవగాహనా లేకుండానే ఒప్పందాలు, ప్రమోషన్స్ చేశారా ఇలాంటి ప్రశ్నలకు సమాధానం ఏమో గాని,

చనిపోయిన ప్రాణాలకు సమాధానమైతే ఇన్ఫు యెన్సర్లు, మేధావులు, మానసిక వైద్య నిపుణులు ఎవ్వరు ఇవ్వలేరు. బ్యాన్ చేసినా భయపడని భూతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లను ప్రభుత్వాలు చాలా కాలం క్రితమే బ్యాన్ చేశాయి. తెలుగు రాష్ట్రా ల్లోని ఐపీవో అడ్రెస్సుల్లో ఈ యాప్స్ యాక్సెస్ కాలేవు. కానీ ఏపీ, తెలంగాణాలో రోజు అనేక యాప్స్ ద్వారా కొన్ని లక్షల కోట్ల బెట్టింగ్ నడుస్తుంది.

అయితే యాక్సెస్ కానివి కేవలం ప్రభుత్వ పర్మిషన్ ఉన్నా యాప్స్ మాత్రమే. వీటిలో లిమిటెడ్ గానే బెట్టింగ్ చేసే అవకాశ ముంటుంది. వీటికే ప్రముఖ క్రికెటర్లు బ్రాండ్ అంబాసి డర్లుగా కొనసాగుతున్నా రు. కానీ రాష్ట్రంలో నడుస్తున్నాయన్ని ఇల్లీగల్ యాప్స్ మాత్రమే. ఇవి యాప్ రూపంలో ప్లే స్టోర్‌లో కనిపించిన వెబ్ సైట్‌కి రీ డైరెక్ట్ అవుతుంటాయి.

బాధ్యత ఎవరిదో ఎవరికీ తెలుసు. జియో మేనియా తర్వాత స్మార్ట్ ఫోన్ల వాడకం మితి మీరిపోయింది, ప్రతి

ఇంట్లో 3–5 స్మార్ట్ ఫోన్లు ఫుల్ నెట్ బ్యాలె న్స్‌తో పిల్లలకి ఇస్తున్నారు పేరెంట్స్‌దే నేరమని కొందరు విజ్ఞాన ప్రదర్శనలు చేస్తుంటారు. స్మార్ట్ ఫోన్లు, జియో మేనియా క్రియేట్ చేసింది పేరెంట్స్ కాదు వారికి మార్కెట్‌ని వ్యవస్థ పోకడలను రెస్ట్రిక్ చేసేంత కెపాసిటీ లేదు.

## స్కూల్లో అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న శ్రీ పవన్ కల్యాణ్ గారి చిన్న కుమారుడు మార్క్ శంకర్

ఉదయం న్యూస్

చేతులు, కాళ్ళకు గాయాలు... ఆసుపత్రిలో చికిత్స మన్యంలో పర్యటన ముగిసిన తరవాత శ్రీ పవన్ కల్యాణ్ గారు సింగపూర్ పయనంరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారి చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నాడు. మార్క్ శంకర్ చదువుకుంటున్న స్కూల్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయి. అదే విధంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో ఇబ్బందులకు లోనయ్యాడు. మార్క్ శంకర్ ను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్న శ్రీ పవన్ కల్యాణ్ గారికి ఈ విషయం తెలిసింది. పర్యటన నిలుపుదల చేసి సింగపూర్ వెళ్లాలని అధికారులు, నాయకులు సూచించారు. 'అరకు సమీపంలోని కురిడి గ్రామం సందర్శిస్తానని ఆ గ్రామ గిరిజనులకు నిన్న మాట ఇచ్చానని%ౕ% కాబట్టి ఆ గ్రామం వెళ్ళి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకొంటాన'ని శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తి చేసి వెళ్తానని తెలిపారు. మన్యంలో పర్యటన ముగించుకొని శ్రీ పవన్ కల్యాణ్ గారు విశాఖ చేరుకుంటారు. అక్కడి నుంచి సింగపూర్ వెళ్ళేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# రేషన్ లబ్ధిదారులకు షాక్?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం తీసుకుందామనుకున్న రేషన్ లబ్ధిదారులకు డీలర్లు షాకిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో షాపులు ఓపెన్ చేయడం లేదు. మిగతా చోట్ల టైం పాటించడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. దీంతో రేషన్ షాపులు ఎప్పుడు తీస్తారోనని లబ్ధిదారులు వాటి చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నారు అధికారులు దీనిపై ఫోకస్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

08

%పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ కొండయ్య


ఉదయం, కనిగిరి – ప్రతినిధి

మార్కాపురం మండలం భూపతిపల్లికి చెందిన కె విక్టర్ అనే ప్రయాణికుడు తన సెల్ ఫోన్ ను కనిగిరి ఆర్టీసీ డిపోలో పడిపోయిన విషయం మరచిపోయి విజయవాడ బస్సు ఎక్కి వెళ్ళిపోయాడు ఆ సమయంలో విధి నిర్వహణలో ఉన్న కనిగిరి ఆర్టీసీ డిపో హెడ్ కానిస్టేబుల్ ఎస్ కొండయ్య గమనించి సంబంధిత అధికారికి సెల్ ఫోన్ అందజేశారు. తదుపరి విచారించి సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రయాణికుడు విక్టర్ కు అందజేశారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ దొరకడంతో ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ కొండయ్య కు మరియు ఆర్టీసీ సమస్త కు ప్రయాణికుడు విక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కొలిమిగుండ్లలో వైసీపీ కార్యకర్తల సమావేశం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి...

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 8, (ఉదయం న్యూస్):

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నాడు నిర్వహించారు. వైసిపి నూతన కార్యవర్గ సభ్యులను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి కలిసి వారిని అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించామని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం లేదని, వైసీపీ నాయకులు కార్యకర్తలపై పూట కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నదని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో



పేరం నందకిషోర్ రెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, పేరం రామశంకర్ రెడ్డి, బెలుము మహేశ్వర్ రెడ్డి, బెలుము దస్తగిరి, పలుకూరు భాష, ఎర్రగుడి వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కంబగిరి స్వామి, పెద్ద వెంతుర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, గోపాల్ రెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, నాని, శివశంకర్, వెంకట్రాంరెడ్డి, డాక్టర్ దస్తగిరి, చంద్రమోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి,ఇంకా తదితర నాయకుడు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన చంద్రగిరి పంచాయతీ ఈవో మహేశ్వరయ్య ఇంటిపై మళ్లీ ఏసీబీ దాడులు.?

తిరుపతి, ఉదయం న్యూస్



తిరుపతి రూరల్ పేరూరు జర్నలిస్టు కాలనీలో ఏసిబి అధికారులు సోదాలుఏకదంత అపార్ట్మెంట్ లో చంద్రగిరి పంచాయతీ ఈవో మహేశ్వరయ్య అక్రమ ఆస్తుల పై సోదాలుగతంలో లంచం తీసుకుంటూ ఏసిబి ట్రాప్ కు చిక్కిన ఈఓ మహేశ్వరయ్యలంచం కేసులో సస్పెండ్ అయిన ఈఓ మహేశ్వరయ్య,మళ్లీ అక్రమ ఆస్తుల కేసులో ఏసీబీ రైడ్స్,ఆయన ఉంటున్న అపార్ట్మెంట్ లో కొనసాగుతున్న సోదాలు మార్కెట్ విలువ ప్రకారం రూ.30 కోట్లు అక్రమ ఆస్తుల కూడబెట్టినట్లు అంచనా పూర్తి వివరాలు వెల్లడించనున్న ఏసీబీ అధికారులు.

## దేవర ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

తుగ్గలి:ఉదయం న్యూస్:



తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం నందు మాజీ ఎంపీపీ ఎర్ర నాగప్ప స్వగృహం నందు జరిగిన నెల్లూరమ్మ, అంకాలమ్మ దేవర ఉత్సవాలకు పత్తికొండ మాజీ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి మంగళవారం రోజున హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ దేవర ఉత్సవాలకు జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్, నాగభూషణం రెడ్డి,రాంపురం గంగాధర్, శభాష్ పురం హనుమంతు, బోల్లవానిపల్లె వెంకటేశ్వర్ రెడ్డి, రాంపురం గోవిందరాజులు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంతా రఘు,మండల పరిధిలోని గల వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్ట్ అండ్ ఆర్గనైజేషన్

## పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ గా ఓబులాపురం రమాదేవి

నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 08 :




ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశం నరసరావుపేట పట్టణం లో ఎల్.బి. కూరగాయల మార్కెట్ వద్ద గల పిల్లి నాగన్న సత్రం ఫంక్షన్ హాల్ నందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగాను, పలు జిల్లాల పరిధిలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ %డ% ఆర్గనైజేషన్, పల్నాడు జిల్లా మహిళా ప్రెసిడెంట్ గా ఓబులాపురం రమాదేవి ఎన్నికయ్యారు. ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పిల్లి.యజ్ఞ నారాయణ చేతుల మీదుగా ఓబులాపురం రమాదేవి అపాయింట్మెంట్ లెటర్ అండ్ ఐడి కార్డు అందుకున్నారు.

ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల సమస్యలను పరిష్కారానికి ప్రతి నియోజకవర్గంలో తన వంతుగా కృషి చేస్తానని అలాగే పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినియోగదారులు సమస్యలు ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని రమాదేవి కోరారు.

# చలో విజయవాడ విజయవంతం చేయండి

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 08



:మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 10వ తేదీన విజయవాడ కార్యక్రమంలో పాల్గొనుటకు అనుమతి కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆప్కాస్ సమస్తను రద్దుచేసి, కాంట్రాక్టు ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే విధానాన్ని వ్యతిరేకించాలని ,ఏళ్ళ తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈనెల 10వ తేదీ జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన పత్రాన్ని మున్సిపల్ మేనేజర్ వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కార్మికులు కుంభా కొండలు, అంగిడి ఆంజనేయులు, బత్తుల గంగాధర్ రావు ,కంప సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ పట్టణంలోని స్కానింగ్ కేంద్రాల పై తనిఖీలు.?

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఫెర్టిలిటీ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీం తో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో తనఖీ చేయడం జరిగింది. అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ ద్వారా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, అందులో పని చేస్తున్న డాక్టర్స్ క్వాలిఫికేషన్ వెరిఫికేషన్ మరియు గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 మరియు రూల్స్ 1996 అమలవుతున్న తీరు, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడూ స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైల్ శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించ బడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపే బోర్డులు ప్రదర్శిస్తున్నారా లేదా మరియు స్కాన్నింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ధరల పట్టిక, సరైన రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపిస్తున్న తీరు, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పకూడదని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించడాన్ని పరిశీలించడం జరిగింది. ఈ స్కానింగ్ కేంద్రల, ఫెర్టిలిటీ కేంద్రాల యొక్క తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వెంకటరమణ తెలియజేశారు.

జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

## సంపాదకీయం

## అప్పులతో ఎంతకామీ పాలన !

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబిరించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లులను దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే తప్ప రాజకీయాల కోసం పాలన చేయడం సరికాదు.

## ట్రంప్ తీరుపై సర్వత్రా నిరసనలు

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై విదేశాల్లోనే కాదు.స్వదేశంలోనూ తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేసారు. ట్రంప్ తీరుతో దేశీయ ఆర్థిక రంగం కుదేలవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే ప్రపంచ దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని విమర్శలు చెలరేగాయి. భారీగా అసంబద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థికయుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళుతున్నారని విమర్శలు వస్తున్నాయి. టారిఫ్‌ల పాలసీ పెట్టుబడులు ఆపేలా, వినియోగదారులు వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయని అక్మెన్ అభిప్రాయపడ్డారు.ఇవి పెడదారి పట్టకుండా చూసుకోవాల్సి ఉంది. ఆర్థికమాంద్యం ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ తాజాగా అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన వాణిజ్య సంబంధాలు కలిగి ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచింది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అది ఆర్థికమాంద్యానికి దారితీయడానికి చాలా అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ
రెగ్యులేషన్లకు దారితీయడం సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్యవ్రోల్బణం, ఆర్థిక లోటు–, ఆస్తుల విలువల గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలుగా ఆయన విశ్లేషించారు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయన్నారు. ఇవి స్వల్పకాలం కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయన్నారు. దీనికి ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పని వెల్లడించారు. తప్పుడు లెక్కల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థను కిందకు లాగుతున్నారని మండిపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార దిగ్గజాల విశ్వాసాన్ని ట్రంప్ కోల్పోయారు. ఆయన్ను నమ్మిన దేశం, ప్రజలు తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటారు.

# గుంటూరు జిల్లాలో రేషన్ మాఫియా.?

**గుంటూరు, ఉదయం న్యూస్**

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టేనాఅక్రమ రేషన్ బియ్యం ను దారి మళ్లింపు?హద్దు అదుపు లేకుండా రెచ్చిపోతున్న రేషన్ మాఫియాగుంటూరు కేంద్రం గా పొన్నూరు నుంచి రాత్రులు తరలింపు,ఎవరు మామూలు వాళ్ళకు మమ్మల్ని ఆపేదెవరు అంటూ తెగేసిచేబుతున్న రేషన్ మాఫియాదారులు,
రేషన్ మాఫియా కి అడ్డుకట్టవేసేదే ఎవరు?10 కొనుగోలు, మిల్లుకు 20 రూపాయలు అమ్మకాలుడీలర్ లతో రాయబారం, నేరుగా మిల్లులకు తరలింపు
రైస్ మిల్లు యజమానాలు దానిని మర వేసి మరల ప్రజలకు అమ్మకాలు
రేషన్ రవాణాలో పాత్రధారులు ఎవరు.




# ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్, నేటి నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు పునఃప్రారంభం




**ఉదయం న్యూస్**

ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు (ఆరోగ్య శ్రీ సేవలు) నేటి నుంచి యథాతథంగా కొనసాగనున్నాయి.బకాయిలు రూ. 500 కోట్ల తక్షణం విడుదలకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. దాంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, నెట్‌వర్క్ హాస్పిటల్స్ సమ్మె విరమించాయి. ఎన్టీఆర్ వైద్య సేవలు మంగళవారం నుంచి ఏ ఆటంకం లేకుండా కొనసాగుతాయని పేద ప్రజలకు శుభవార్త చెప్పారు. ఆశా కార్యవర్గం సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. దాంతో సమ్మె విరమిస్తున్నట్లు ఆషా టీం ప్రకటించిందిముఖ్య గమనికడా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ నుంచి హాస్పిటల్ ఎంపానెల్, నెట్వర్క్ హాస్పిటల్ బిల్లులు చేయిస్తామని, జరిమానాలు విధించకుండా, తనిఖీలు లేకుండా చూస్తామని కొంతమంది ఆగంతుకులు అధికారుల పేర్లు చెప్పుకొని హాస్పిటల్స్ వారిని సంప్రదిస్తున్నారు. దీనిపై డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ వారు పోలీసులకి ఫిర్యాదు చేశాం. హాస్పిటల్ యజమాన్యము ఇలాంటి ఫేక్ కాల్స్ వస్తే ఈ క్రింది హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వవలసినదిగా డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ముఖ్య కార్య నిర్వహణాధికారి కోరారు.
హెల్ప్ లైన్ నెంబర్: 9281074745

## ఒంటిమిట్టలో విభిన్నంగా సీతారాముల కళ్యాణోత్సవం

**నేపాల్ ప్రాంతంలోనే మిథిలా నగరంగా ప్రచారం**

కడప: ఒంటిమిట్ట రామాలయంలో భిన్నంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. భద్రాచలంతో పాటు దేశమంతా శ్రీరామనవమి వేడుకలు, కళ్యాణోత్సవాలు జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా నిర్వహిస్తారు. ఒంటిమిట్టలో ఈ నెల 11న సీతారాముల కల్యాణత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందకు ఏర్పాట్లు చేశారు. ఏకశిలానగరిలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న తితిదే ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి పెళ్లి క్రతువులో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఇకపోతే చరిత్రలోకి వెళితే...
రాముడి కథే రామాయణం. కేవలం శ్రీ సీతారాముల చరిత్రే అనుకుంటే పొరపాటే. జీవినవిధాన్ని తెలిపే మాహాకావ్యం. రామాయణంలో ప్రధాన ఘట్టాల్లో సీతారాముల కళ్యాణం ఒకటి. అసలు ఈ కళ్యాణం మొదట ఎక్కడ జరిగింది... కౌశల్యా తనయుడు శ్రీరాముడు అయోధ్యలో జన్మించాడు.



సీతమ్మ తల్లి మిథిలానగరంలో జన్మించింది. రాముడి మామగారైన జనకుడు పాలించిన రాజ్యమే మిథిలా నగరం. బీహార్ నుంచి నేపాల్ వరకూ ఈ మిథిలా రాజ్యం విస్తరించి ఉందని చెబుతారు. ఈ రాజ్యాన్ని విదేహ రాజ్యం అని కూడా పిలిచేవారట. ఆ పేరుమీదే సీతాదేవికి వైదేహి అనే పేరువచ్చింది. అప్పట్లో జనకుడు ఉన్న రాజధానే ప్రస్తుతం నేపాల్లో ఉన్న జనక్ పూర్ అని ప్రజల నమ్మకం. సీతాదేవి జన్మించిన ప్రాంతం ఇదేనన్న విషయం కాలక్రమేణా ప్రజలు మర్చిపోయారు. సుర్కిశోర్దాస్ అనే సన్యాసికి 1657లో ఇక్కడ సీతాదేవి విగ్రహాలు లభించడంతో, ఇక్కడి ప్రజలు తమ చరిత్రను తిరిగి గుర్తుచేసుకోవడం మొదలుపెట్టారు. ఆ చరిత్రకు చిహ్నంగా 1910లో వృషభాను అనే నేపాల్ రాణి 'జానకీ మందిర్' పేరుతో ఓ ఆలయాన్ని నిర్మించారు. వేల గజాల విస్తీర్ణంలో, 150 అడుగుల ఎత్తున్న ప్రాకారంతో, పాలరాతి గోడలూ, అద్దాల మేడలతో నిర్మించిన ఈ ఆలయానికి అప్పట్లో తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చయిందట. అందుకనే ఈ ఆలయానికి 'నౌ లాఖ్ మందిర్' అన్న పేరు కూడా ఉంది.

జానకీమందిర్ నిర్మించిన ప్రాంతంలోనే సీతాదేవి శివ ధనుస్సుని పూజించిందని చెబుతారు. సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ స్థలంలోనే అని భక్తుల
విశ్వాసం. అందుకనే జానకీమందిరంలోని నైరుతి దిక్కున పెద్ద వివాహ మండపాన్ని నిర్మించారు. ఏటా మార్గశిర మాసం శుక్ల పంచమి రోజున ఇక్కడ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. ఆ రోజే సీతారాముల వివాహం జరిగిందని అక్కడి ప్రజల నమ్మకం. కానీ తెలుగువారు శ్రీరామనవమి రోజునే ఆయన కళ్యాణం నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. ఈ జనక్ పూర్ కి
18 కిలోమీటర్ల దూరంలో 'ధనుషధామ్'
అనే ప్రాంతం ఉంది. రాముడు విరిచిన శివుని ధనుస్సు ఇక్కడే పడిందని భక్తుల విశ్వాసం. ఇంతకీ చెప్పేదేంటంటే రాముడి కళ్యాణం జరిగిన ప్రదేశమే జనక్ పురి. నేపాల్ వెళ్లినవారిలో శ్రీరామచంద్రుడి భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటారు. గతంలో నేపాల్ పర్యటనకు వెళ్లినప్పుడు ప్రధాని నరేంద్రమోదీ కూడా ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు.అప్పుడు ఈ ఆలయం ప్రత్యేకత గురించి పెద్ద చర్చే జరిగింది.

# జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోంది

## జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు




**కర్నూలు,ఏప్రిల్ 8: ఉదయం న్యూస్**

చారిత్రాత్మకమైన కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు..మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం నిర్వహించారు..సమీక్షలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్ధసారథి, పత్తికొండ ఎమ్మెల్యే కే. ఈ.శ్యామ్ బాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కర్నూలు జిల్లా తలమానికం అన్నారు... ఏ జిల్లా అయినా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా వ్యవసాయం, రహదారులు, పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు లా అండ్ ఆర్డర్ ఉండాలన్నారు. ఈ కోణంలో కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు.. ఇందులో భాగంగానే కర్నూలు జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు... అదే విధంగా డ్రోన్ హబ్ గా కర్నూలు జిల్లాను తీసుకోవడం జరిగిందన్నారు.. ఈ విధంగా ప్రతి అంశంలోనూ కర్నూలు జిల్లాకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వం పని చేస్తోందన్నారు... పేదరికం నిర్మూలనకు సంబంధించిన %ూ%4 లో కూడా కర్నూలు జిల్లా ముందంజలో ఉండాలని మంత్రి తెలిపారు.. %ూ%4 లో దారిద్ర్యరేఖకు దిగువన పేద కుటుంబాలను గుర్తించి వారిని బంగారు కుటుంబాలుగా పేదవారిని తీర్చిదిద్దా లనే ఆలోచనతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు.... ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల సమయం లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.. 14 లక్షల కోట్ల రూపాయలు అప్పు ఉన్నప్పటికీ కూడా రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి రాజధాని నిర్మించే విషయంలో గానీ, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా మార్చేటటువంటి పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు గాని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా నిలుపుదల చేయడంలో గానీ, రైల్వే జోన్ తీసుకొని వచ్చే విషయంలో గానీ ముందుకు వెళుతున్నామన్నారు.. గత ప్రభుత్వంలో కియా, అమర రాజా , జాకీ తదితర పెద్ద ఎత్తున పరిశ్రమలు, పారిశ్రామికవేత్త లు పొరుగు రాష్ట్రాలకు పోయాయని, మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారిని వెనక్కు తీసుకుని వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు..

గత 5 సంవత్సరాల్లో లా అండ్ ఆర్డర్ అస్తవ్యస్తంగా ఉందని, గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా ఉండేదని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి, డ్రగ్స్ మీద ఉక్కు పాదం మోపి, ఈరోజు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చే ప్రక్రియ చంద్రబాబు గారి నేతృత్వంలో జరుగుతుందన్నారు.. రాయలసీమ ప్రాంతాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సాగు త్రాగు నీరు రంగానికి ప్రాధాన్యత ఇచ్చి రాయలసీమను రత్నాల సీమగా మార్చాలనే ఆలోచనలో భాగంగానే ఈరోజు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ ను సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించుకోవడం జరిగిందన్నారు...మేము వెళ్ళిన సమయంలో అక్కడ ఉన్న ప్రజలు 2014 -19 సమయంలో హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ పనులు బాగా జరిగాయని తెలిపారన్నారు.... గత ప్రభుత్వంలో ప్రాజెక్ట్ మీద ఒక రూపాయి కూడ ఖర్చు పెట్టలేదన్నారు.....కనీసం తట్ట మట్టి కూడా తీసినటువంటి పరిస్థితి చూడలేదని అక్కడ గ్రామాల్లో ఉన్నటువంటి రాయలసీమ ప్రజలు చెబుతున్నారన్నారు... కర్నూలు జిల్లాకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ జీవనాడి అని, ఒక వరం అని మంత్రి తెలిపారు... ఏ ప్రాజెక్టుకి కేటాయించని విధంగా హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ కు 3 వేల 240 కోట్ల రూపాయల బడ్జెట్ ను నారా చంద్రబాబు నాయుడు గారు కేటాయించారన్నారు.. 2 వేల 500 కోట్ల రూపాయలతో టెండర్లను పిలిచి వారికి ఏజెన్సీ లను ఫిక్స్ చేశారన్నారు... అంతే కాకుండా 2025 జూన్ 10 వ తేదీ నాటికి నిర్మాణాల పనులు పూర్తి అయ్యే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. మల్యాల వద్ద 0 కిలోమీటర్ నుండి 700 కిలోమీటర్ల వరకు ఆసియాలోనే అతిపెద్ద పొడవైనటువంటి హంద్రీనీవా కెనాల్ విస్తరణకు ప్రతి కిలోమీటర్ కు వందలాది ట్రక్స్, జెసిబి లు ప్రతిరోజు ఉదయం పగలు పనిచేస్తున్నారన్నారు.. దీన్నిబట్టి తెలుసుకోవచ్చు రాష్ట్ర ప్రభుత్వానికి రాయలసీమ అభివృద్ధి మీద ఉన్న చిత్తశుద్ధి తెలుసుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు..

**జిల్లాను పారిశ్రామికంగా, ఇరిగేషన్ పరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది: రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

ఇరిగేషన్ మంత్రి కర్నూలు జిల్లాకు ఇంచార్జి మంత్రిగా ఉండటం సంతోషించే విషయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఇరిగేషన్ మంత్రిగా నిమ్మల రామానాయుడు, ఇండస్ట్రీస్‌కి సంబంధించి తాను ఇద్దరం జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన మరో రెండు ప్రాజెక్టులపై చర్చించడం జరుగుతోందని మంత్రి తెలిపారు.. అటు పారిశ్రామికంగా, ఇటు నేటి పారుదల ప్రాజెక్టుల పరంగా జిల్లాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తద్వారా జిల్లాలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగి, వలసల నివారణకు వీలవుతుందని మంత్రి తెలిపారు. డిఆర్సి సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... మిర్చి పంట అధికంగా పండించడం వల్ల నిల్వ చేసుకోవడం కష్టం గా ఉంది , కావున రైతులు గుంటూరుకు వెళ్ళి స్టోర్ చేసుకోవటానికి వెళుతున్నారు , ఇలా వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగి రైతులు మరణించడం జరిగింది కావున కర్నూలు మార్కెట్ యార్డ్ లో అసంపూర్తి గా ఉన్న కోల్డ్ స్టోరేజ్ ను వెంటనే పూర్తి చేయాలని కోరారు....

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో వేదవతి, ఆర్ డి ఎస్, గుండ్రేవుల ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి . అలాగే హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ను వెడల్పు చేయు కార్యక్రమం జరుగుతున్నందున, ఇపుడే కాలువ కు స్లూయిస్ లు పెట్టి గ్రామాలకు నీరు ఇవ్వాలని కోరారు. కే ఆర్ ఎం బి కార్యాలయాన్ని కర్నూలు లోనే ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు.

**ఆదోని శాసనసభ్యులు పార్ధసారధి మాట్లాడుతూ...**

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి ఫోటో లు ఉండే విధంగా తగిన ఆదేశాలు ఇవ్వాలని ఇన్చార్జి మంత్రిని కోరారు.

ఆదోని పట్టణానికి ఇరిగేషన్ కు సంబంధించి ఏ ప్రాజెక్టు లేనందు వల్ల చాలా ఇబ్బందిగా ఉంది, ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లగా, ఆదోనికి తప్పకుండా నీరు వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారని, ఏదో విధంగా ఆదోని కి నీళ్ళు తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు..

ఆదోని నియోజకవర్గానికి నాబార్డ్ కింద చెక్ డ్యాం లు ఒక్కటి కూడా ఇవ్వకుండా ప్రతిపాదనలు పంపారని, చెక్ డ్యాం లు మంజూరు చేయాలని కోరారు.. మంత్రి, కలెక్టర్ జోక్యం చేసుకుని ఆదోని నియోజకవర్గాన్ని కూడా ప్రతిపాదనల్లో చేర్చాలని జలవనరుల శాఖ ఎస్ ఈ ద్వారక నాథరెడ్డిని ఆదేశించారు..

ప్రైవేటు స్కూల్ ల ఫీజుల దోపిడీ వల్ల మధ్య తరగతి వారు నలిగిపోతున్నారని, దీనిని అరికట్టాలని ఎమ్మెల్యే కోరారు.. అలాగే ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, పేదలు చదువుకునే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలను ఒకటో తరగతిలో మాత్రం చేర్చుకొని ఆ తరువాత 2,3 తరగతుల్లో ఫీజులు కట్టాలని ఇబ్బంది పెడుతున్నారన్నారు.. జిల్లా కలెక్టర్ ఈ అంశంపై స్పందించి ప్రైవేటు స్కూళ్ల లో ఫీజుల పై దృష్టి పెట్టాలని డి ఈ ఓ ను ఆదేశించారు.

ఆదోని ప్రాంతంలో నీటి సరఫరాకు 40 శాతం తక్కువగా కాంట్రాక్టర్లు టెండర్ వేయడం వలన తక్కువ శాతంతో కెమికల్స్, బ్లీచింగ్, ఫిల్టర్ బెడ్స్ ఏ విధంగా చేయగలరు అని ఎమ్మెల్యే ప్రశ్నించారు..కలెక్టర్ స్పందిస్తూ తక్కువ శాతం టెండర్ వేసి, పని చేయలేకపోతే వెంటనే వారిని బ్యాక్ లిస్ట్ లో పెట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు. బసాపురం స్టోరేజ్ ట్యాంక్ రిపేర్ నిమిత్తం 45 కోట్లు అవసరం ఉందని, మరమ్మతులు చేయించాలని తెలుపగా ఈ విషయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు.

ఆదోని లో ఉన్న 43 గ్రామాల మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, మంజూరు చేయించాలని కోరారు. మంత్రి నిమ్మల స్పందిస్తూ వెంటనే రివ్యూ పెట్టుకుని మురుగుదొడ్లు శాంక్షన్ ఇవ్వవలసిందిగా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు.

%ళి20:24, 4/8/2025రి ఖసష్ట్రుఝఎ ాఅతీ చీబఎఎవతీ%: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ఇరిగేషన్ పరంగా కర్నూలు జిల్లాకు కొన్ని ప్రాజెక్టుల అవసరం ఉందన్నారు... వేదవతి ప్రాజెక్ట్ మొత్తం 1900 కోట్ల రూపాయలతో చేపట్టాల్సి ఉండగా అందులో ఇప్పటికీ 110 కోట్ల రూపాయలతో పనులు జరిగాయన్నారు..ఆ ప్రాజెక్టు పనులు పూర్తి చేసినట్లయితే 80,000 ఎకరాలకు ఇరిగేషన్ నీటిని ఇవ్వగలుగుతామన్నారు....ఉమ్మడి జిల్లాలో 68 ఎం ఐ ట్యాంక్ లు ఉన్నాయని, అందులో కర్నూలు జిల్లాలో 35 ట్యాంకులు ఉంటే 33 ట్యాంకులను మార్చి 15వ తేదీ నాటికి అన్ని చెరువులను నీటితో నింపడం జరిగిందన్నారు... పందికోన రిజర్వాయర్ కీ 250 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లయితే 40 వేల ఎకరాలకు నీరు ఇవ్వచ్చునన్నారు....రాజోలి.బండ ప్రాజెక్ట్ గురించి కూడా కలెక్టర్ ప్రస్తావించారు.. 2 నెలలలో హంద్రీ లో ఉన్నటువంటి జంగిల్ కూడా క్లియరెన్స్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు..

**ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ...**

రిటైర్డ్ ఇంజనీర్ కన్నయ్య నాయుడు వల్ల తుంగభద్ర డాం గేట్లు రిపేరు చేయబడి ప్రస్తుతం ఆ డ్యామ్ నుండి రెండు టీఎంసీల నీరు ఈ వేసవిలో జిల్లాకు రావడం చాలా సంతోషం కలిగిస్తుందని, దీనికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని తెలిపారు.

రాయలసీమ బిడ్డగా ముఖ్యమంత్రి ఆర్డీఎస్, గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులను పూర్తిచేసే ఉద్దేశంతో ఉన్నారని, అలాగే గురు రాఘవేంద్ర ప్రాజెక్టులో మోటార్ల దొంగతనం జరగగా ఆ దొంగలను పట్టుకుని చర్యలు తీసుకుంటున్నారని, ఇప్పుడు మోటార్లు రిపేర్ చేసుకుని కొంత పని జరుగుతున్నదని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్ట్ ఎమ్మిగనూరుకు జీవనాధారం అని ఈ ప్రాజెక్టుకు ఇంకా భూసేకరణ సమస్య ఉన్నదని దీనిని పరిష్కరించాలని తెలిపారు.

కర్నూలు జిల్లా విభజన జరిగిన తర్వాత ప్రస్తుత కర్నూలు జిల్లాకు చెప్పుకోదగ్గ విషయాలుగా కొండారెడ్డి బురుజు , మంత్రాలయం , గాజులదిన్నె ప్రాజెక్టు మాత్రమే మిగిలి ఉన్నవని కావున వీలైనంత త్వరగా నీటి ప్రాజెక్టులను పూర్తి చేసుకోవాలని కోరారు. అలాగే గువ్వలదొడ్డి చెరువు కు 20 సంవత్సరాల నుండి ఏమాత్రం సహాయం చేయడం లేదని వెంటనే ఆ చర్యలు చేపట్టాలని కోరారు.

ఎమ్మిగనూరు నియోజకవర్గ పాఠశాలల్లో డిజిటల్ స్క్రీన్స్ పనిచేయడం లేదని వాటిని రిపేర్ చేయించడం కానీ మార్చడం కానీ చేయవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు.



















# పండుగల సీజన్లో రూ.4.5 లక్షల కోట్ల వ్యాపారం

దేశంలో పండుగల సీజన్ మొదలైంది. భారతదేశపు అతిపెద్ద పండుగ దీపావళి. దానికి సంబంధించిన షాపింగ్ చేయడానికి కస్టమర్లు సిద్ధంగా ఉన్నారు. వాళ్ల కోసం ప్రొడక్టులు మార్కెట్లో రెడీగా ఉన్నాయి. పండుగ సీజన్ లో దేశ మార్కెట్లలో దాదాపు రూ.4.25 లక్షల కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉంది. " హలో ఇండియా బై చైనా" అనే స్లోగన్ ఈ పండుగ సీజన్‌లో ప్రచారం పొందుతోంది. అంటే ఈసారి దేశంలో చైనా ఉత్పత్తులను బహిష్కరించి స్వదేశీ లేదా స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. మర్చంట్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలుగా పరిగణించబడుతున్న దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని 70 నగరాల్లోని వ్యాపార సంస్థల మధ్య క్యాట్ ఇటీవల నిర్వహించిన సర్వే లో ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా వ్యాపారులు వినియోగదారుల డిమాండ్లు, ప్రాధాన్యతలకు ఎక్కువగా స్పందించారు. వాటిని పూర్తి చేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈసారి రక్షా బంధన్, గణేష్ పూజ, నవరాత్రి, దుర్గాపూజ, దసరా సందర్భంగా దేశవ్యాప్తంగా మార్కెట్‌లలో కస్టమర్లు భారీగా కొనుగోళ్లు జరిపిన తీరును పరిశీలిస్తే, ఈ ఏడాది పండుగ సీజన్‌లో రూ.4.25 లక్షల కోట్ల వ్యాపారం జరిగే అవకాశం బలంగా ఉంది. గతేడాది ఈ లెక్కన దాదాపు రూ. 3.5 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది. పండుగల సీజన్ తర్వాత, పెళ్లిళ్ల సీజన్ వెంటనే ప్రారంభమవుతుంది. దీనిలో దేశవ్యాప్తంగా వ్యాపారులు పెద్ద వ్యాపారాన్ని ఆశిస్తున్నారు. క్యాట్ జాతీయ ప్రధాన కార్యదర్శి, చాందినీ చౌక్‌కు చెందిన ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. పండుగ సీజన్‌లో దాదాపు 70 కోట్ల మంది వినియోగదారులు మార్కెట్‌లో షాపింగ్ చేస్తారని తెలిపారు. వారు రూ.500 లేదా అంతకంటే ఎక్కువ డబ్బుల మేరకు కొనుగోలు చేసే వారు ఉన్నారని తెలిపారు. వేల, లక్షల రూపాయలు ఖర్చు చేసే వ్యక్తులకు కూడా కొరత లేదన్నారు. అందుకే వ్యాపార దృక్కోణంలో దేశంలో ఈ పండుగ సీజన్‌కు చాలా ప్రాముఖ్యత ఉంది. క్యాట్ జాతీయ అధ్యక్షుడు బీసీ భారతియా మాట్లాడుతూ.. ఈ పండుగల సందర్భంగా అన్ని రంగాల్లో భారీ విక్రయాలు జరుగుతున్నాయని, అయితే ముఖ్యంగా గిఫ్ట్ ఐటమ్స్, స్వీట్స్-సావరీస్, డ్రై ఫ్రూట్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, బట్టలు, ఆభరణాలు, దుస్తులు, పాత్రలు, క్రోకరీలు , ఫర్నిచర్, ఫర్నిషింగ్, వంటగది ఉపకరణాలు, గృహాలంకరణ వస్తువులు, పాదరక్షలు, సౌందర్య సాధనాలు, కంప్యూటర్లు, ఐటీ పరికరాలు, స్టేషనరీ, ఎలక్ట్రికల్ వస్తువులు, పండ్లు, పూలు, పూజ సామాగ్రి, మట్టి దీపాలు, దేవుళ్ల చిత్రాలు, విగ్రహాలు వంటి ఇతర వస్తువులు. హార్డ్‌వేర్, పెయింట్‌లు, ఫ్యాషన్ వ్యాపారం చేస్తారు. 4.25 లక్షల కోట్ల పండుగ వ్యాపారంలో 80శాతంలో సుమారు 13శాతం ఆహారం, 9శాతం కిరాణా , 12శాతం ఆభరణాలు, 4శాతం బట్టలు వస్త్రాలు, గృహోపకరణాలలో 3శాతం, కాస్మోటిక్స్ 6శాతం, ఎలక్ట్రానిక్స్ మొబైల్స్ 8శాతం, పూజా సామాగ్రి, పూజా వస్తువులు 3శాతం, పాత్రలు, కిచెన్ ఉపకరణాలు, 2శాతం మిఠాయి, బేకరీ, 8శాతం గిఫ్ట్ వస్తువులు, 4శాతం ఫర్నిచర్ ఇలా సుమారు 4.25 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని ఖండేల్వాల్ చెప్పారు.

## వాహన అమ్మకాలు వెలవెల



దేశ ఆర్థిక వ్యవస్థకు గీటురాయిగా భావించే వాహన అమ్మకాలు పడిపోయాయి. పండగ సీజన్‌లో పెరగాల్సిన అమ్మకాలు.. తగ్గిపోవడంతో పరిశ్రమ వర్గాల్లో ఆందోళన నెలకొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ప్యాసింజర్ వాహన అమ్మకాలు 1.8 శాతం పతనమై 10,74,395 యూనిట్లకు పరిమితమయ్యాయని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్‌ఫాక్చరర్స్ (సియోమ్) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇదే సమయంలో ఎగుమతులు 13.3 శాతం పెరిగి 13,35,681 యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. సోమవారం సియోమ్ వెల్లడించిన గణంకాల ప్రకారం.. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో వాణిజ్య వాహన అమ్మకాలు ఏకంగా 11 శాతం క్షీణించి 2,20,643

యూనిట్లకు పరిమితమయ్యాయి. 2023-24 ఇదే క్యూ2లో 2,47,801 యూనిట్ల విక్రయాలు జరిగాయి. క్రితం క్యూ2లో భారీ, మధ్య తరహా వాణిజ్య వాహన

విక్రయాలు 12.2 శాతం పతనమై 82,409 యూనిట్లుగా నమోదయ్యాయి.. తేలికపాటి వాణిజ్య వాహన విక్రయాలు 10.2 శాతం పతనమై 1,38,234 యూనిట్లకు పరిమితమయ్యాయి. క్రితం క్యూ2లో ద్విచక్ర వాహన అమ్మకాలు మాత్రం 12.6 శాతం పెరిగి 51,79,349 యూనిట్లు చోటు చేసుకున్నాయి.

## 70 నుంచి 80 కిలోమీటర్ల మైలేజ్ ఇచ్చే ఈ టూవీలర్స్



మధ్యతరగతి ఇంట్లో ప్రయాణాలు చేయడానికి టూవీలర్ ప్రధానమైనది. దీంతో కార్యాలయాల అవసరాలతో పాటు ఇతర లాంగ్ జర్నీ చేయడానికి ఇవి ఉపయోగపడుతాయి. టూ వీలర్ కొనే ముందు చాలా మంది ఆలోచించేది మైలేజ్ గురించి. అయితే కొన్ని స్పోర్ట్స్ వేరియంట్ బైక్స్ చూడ్డానికి ఆకర్షణీయంగా ఉంటాయి. కానీ మైలేజ్ తక్కువగా ఇస్తాయి. మరికొన్ని బైక్ లు సాధారణంగా కనిపించినా ఇవి మైలేజ్ మహారాజుల్లాగా ఉంటాయి. మిడిల్ క్లాస్ పీపుల్స్ ఎక్కువగా మైలేజ్ ఇచ్చే వాహనాలపైనే ఎక్కువగా ఫోకస్ చేస్తారు. దీంతో అలాంటి టూ వీలర్స్ ఎక్కువగా విక్రయాలు జరుపుకుంటాయి. అయితే కొన్నేళ్ల కిందటే మార్కెట్లోకి వచ్చిన రెండు వాహనాలు ఇప్పటికీ మంచి మైలేజ్ ఇచ్చే బైక్ లుగా నిలుస్తున్నాయి. వీటి తరువాత ఎన్ని వాహనాలు మార్కెట్లోకి వచ్చినా.. వాటిని మాత్రం బీట్ చేయడం లేదు. లీటర్ పెట్రోల్ కు 70 కిలోమీటర్లు ఇచ్చే ఈ వాహనాల గురించి తెలుసుకోవాలని ఉందా? అయితే ఈ వివరాల్లోకి వెళ్లండి.. ద్విచక్ర వాహనం ఎక్కువగా మైలేజ్ ఇవ్వాలంటే దాని చక్రాలు సన్నగా ఉండాలి. అలాగే లైట్ వెయిట్ తో ఉండాలి. ఈ రకమైన లక్షణాలు బజాజ్ కంపెనీకి చెందిన ప్లాటినం 100 బైక్ లో కనిపిస్తాయి. 2006లో మార్కెట్లోకి




## హ్యుందాయ్ ఐపీఓ ప్రారంభం..

### కచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయాలివే

దక్షిణ కొరియా ఆటోమొబైల్ తయారీదారు హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీవో (ప్రారంభ పబ్లిక్ ఆఫర్) సబ్‌స్క్రిప్షన్ ఈరోజు 15 అక్టోబర్ 2024న పెట్టుబడిదారుల కోసం తెరవబడుతుంది. దాని ఐపీవో గ్రే మార్కెట్‌లో ప్రకంపనలు సృష్టించింది. సాధారణ పెట్టుబడిదారుల కోసం ఐపీవో సబ్‌స్క్రిప్షన్ తెరవడానికి ముందు, ఆటోమోటివ్ కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుండి సుమారు రూ. 8,315 కోట్లను సేకరించింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీవో సబ్‌స్క్రిప్షన్ 17 అక్టోబర్ 2024న ముగుస్తుంది. సాధారణ పెట్టుబడిదారులు ఈ రెండు రోజుల్లో మాత్రమే దాని షేర్లలో డబ్బును పెట్టుబడి పెట్టగలరు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, సాధారణ పెట్టుబడిదారుడు కంపెనీ షేర్లను కొనుగోలు చేసి సుమారు రూ. 27,870 కోట్ల ఐపీవోలో డబ్బును పెట్టుబడి పెట్టాలా.. పెడితే లాభాలు వస్తాయా ? బ్రోకరేజ్ సంస్థలు, మార్కెట్ నిపుణులు ఏమి చెబుతున్నారో తెలుసుకుందాం. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీవో ధర బ్యాండ్ రూ. 1865-1960గా నిర్ణయించబడింది. ఇష్యూ ధర ప్రకారం.. హ్యుందాయ్ మోటార్ ఇండియా మార్కెట్ విలువ సుమారు 19 బిలియన్ డాలర్లు. ఈ


మార్కెట్ వాల్యుయేషన్ ఆటోమోటివ్ కంపెనీ మాతృ సంస్థ హ్యుందాయ్ మోటార్ కంటే చాలా ఎక్కువ. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, హ్యుందాయ్ మోటార్ ఇండియా షేర్ల ధర ఆదాయ నిష్పత్తి దాని మాతృ సంస్థ హ్యుందాయ్ మోటార్ కంటే ఎక్కువగా ఉంది. బ్రోకరేజ్ సంస్థ ఈక్విటాస్ ఇన్వెస్ట్‌మెంట్ నివేదిక ప్రకారం.. హ్యుందాయ్ మోటార్ ఇండియా ధరల సంపాదన నిష్పత్తి 27 రెట్లు%ా% అయితే దక్షిణ కొరియాలో ఉన్న దాని మాతృ సంస్థ హ్యుందాయ్ మోటార్ ధర ఆదాయ నిష్పత్తి 5 రెట్లు మాత్రమే. స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన తర్వాత, హ్యుందాయ్ మోటార్ ఇండియా మార్కెట్ క్యాపిటలైజేషన్ అంటే దాని మాతృ సంస్థలో 42 శాతానికి సమానంగా ఉంటుంది. భారతదేశంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా పురోగతికి అవకాశాలు అపారంగా ఉన్నాయని హ్యుందాయ్ మోటార్ ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ చెప్పారు.

## సినిమాల్లోకి అడుగుపెట్టనున్న ముఖేష్ అంబానీ ?



ఆసియాలోని ప్రముఖ వ్యాపారవేత్త, అత్యంత సంపన్నుడైన ముఖేష్ అంబానీ చేయని వ్యాపారం లేదు. చమురు నుండి స్పోర్ట్స్ వరకు ప్రపంచవ్యాప్తంగా ఆయన అన్ని వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. అయితే ఇప్పుడు బాలీవుడ్‌లోకి కూడా ఆయన అడుగుపెట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్‌లో ముఖేష్ అంబానీ వాటాను కొనుగోలు చేసినట్లు నివేదికలు ఉన్నాయి. ఇదే జరిగితే భారతీయ కంటెంట్ ప్రొడక్షన్ ఇండస్ట్రీలో రిలయన్స్ గ్రూప్ పట్టు మరింత బలపడుతుంది. ఈ డీల్ ఎంత వాటాతో ఉంటుందనే సమాచారం ఇంకా తెలియరాలేదు. భారతీయ కంటెంట్ ఉత్పత్తి పరిశ్రమలోకి ప్రవేశించడానికి ముఖేష్ అంబానీ ప్లాన్ ఏంటో తెలుసుకుందాం. ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం.. చమురు నుంచి క్రీడల వరకు వ్యాపారంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ముఖేష్ అంబానీ ఇప్పుడు సినిమా పరిశ్రమకు విస్తరించాలని యోచిస్తున్నాడు. ముఖేష్ అంబానీకి చెందిన ఆర్ఐఎల్, కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్‌లో వాటాలను కొనుగోలు చేయడానికి చర్చలు జరుగుతున్నాయి. ఇదే జరిగితే ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ముఖేష్ అంబానీ పట్టు మరింత బలపడుతుంది. ఈ డీల్ ముఖేష్ అంబానీ జియో స్టూడియో, వయాకామ్ 18 స్టూడియో ప్రస్తుత ఆస్తులను మరింత బలోపేతం చేస్తుంది. కరణ్ జోహార్ ధర్మలో తన వాటాను విక్రయించాలని చాలా కాలంగా భావిస్తున్నాడు. అయితే వాల్యుయేషన్‌పై విభేదాల కారణంగా.. విషయం ఇంకా పూర్తికాలేదు. ధర్మ ప్రొడక్షన్స్‌లో కరణ్ జోహార్‌కు 90.7శాతం వాటా ఉంది. మిగిలిన 9.74 శాతం వాటా అతని తల్లి హూరీకి చెంది ఉంది. కరణ్ జోహార్ వాటాలో ముఖేష్ అంబానీ వాటాలను కొనుగోలు చేయవచ్చు. ఇటీవల కాలంలో ఆర్ఐఎల్ బాలాజీలో చిన్న వాటాను కొనుగోలు చేసింది. ఇప్పుడు భారతదేశపు అతిపెద్ద ఫిల్మ్ స్టూడియో అయిన ధర్మాతో కూడా ఇదే విధమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయి.

## రతన్ టాటాకు నెరవేరని కల ఇదేనా?




లాభాలను ఆశించికుండా, ప్రజల సంక్షేమాన్ని కోరుకున్న వ్యాపారవేత్త రతన్ టాటా ముంబైలో ఇటీవల కన్నుమూశారు. ఆయన మరణం విని ప్రజలందరూ శోక సంద్రంలో మునిగిపోయారు. దేశంలో అనేక మంది పారిశ్రామిక వేత్తలు ఉన్నారు. సంపాదనలో అనేక మెట్లు ఎక్కుతూ ప్రపంచ కుబేరులతో పోటీ పడుతున్నారు. కానీ వారందరికీ మించిన ఆదరణ రతన్ టాటా పొందారు. ఆయన జీవన విధానం, ఆలోచనలు, సేవాగుణం అందరికీ స్ఫూర్తిదాయకం. టెట్లీ టీ నుంచి జాగ్వార్ ల్యాండ్ రోవర్, ఎయిర్ ఇండియా వరకూ రతన్ టాటా అన్ని వస్తువులను పరిశీలించారు. కానీ ఆయన కలలు గన్న నానో ఎలక్ట్రిక్ వెర్షన్ ఆయన ఉండగా బయటకు రాలేదు. కోయంబత్తూరుకు చెందిన జయమ్ ఆటోమెటీవ్స్ (జయం ఆటో)తో కలిసి టాటా ఈ ఉత్పత్తి ప్రారంభించింది. కోవిడ్, ఇతర కారణాలతో కార్ల తయారీ ముందుకు సాగలేదు. ఓలా వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ ఇటీవల సామాజిక మాద్యమం ఎక్స్ లో నానో ఎలక్ట్రిక్ కారు విషయాన్ని గుర్తుచేశారు. రతన్ టాటాతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. ఆయన ఆహ్వానం మేరకు కోయంబత్తూరు వెళ్లి టెస్ట్ ట్రాక్ లో కారును నడిపామని తెలిపారు. ఆ అనుభవం ఓలా ఎలక్ట్రిక్ ను ప్రారంభించేందుకు తనకు ప్రేరణ కలిగించిందన్నారు. రతన్ టాటా 2017 లో భవిష్ అగర్వాల్ కు ఫోన్ చేసి ముంబై రావాలని ఆహ్వానించారు. నీకు ఒక ఉత్తేజకరమైన విషయాన్నిచూపిస్తానని తెలిపారు. దీంతో భవిష్ ముంబై వెళ్లారు. అక్కడి నుంచి రతన్ టాటా ప్రత్యేక విమానంలో కోయంబత్తూరు వెళ్లారు. అక్కడ నానో ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేస్తున్నారు. అక్కడి టెస్ట్ ట్రాక్ లో రతన్ తో కలిసి భవిష్ డ్రైవింగ్ చేశారు. ఆ సమయంలో రతన్ ఈవీలపై చ్లాలా ఉత్సాహంగా ఉన్నారు. టాటా కంపెనీ 2015 నుంచే తక్కువ ధరకు ఎలక్ట్రిక్ కార్లను తయారు చేయడానికి ప్రణాళికలు

# వారియర్ గర్ల్‌ఫ్రెండ్



'ది గర్ల్ ఫ్రెండ్'గా సినీ ప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి రష్మిక. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ నాయికా ప్రాధాన్య చిత్రాన్ని రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించారు. దీక్షిత్ శెట్టి హీరో. ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం రష్మిక పుట్టినరోజు సందర్భంగా ఆమె కొత్త పోస్టర్‌తో పాటు "రేయి

లోలోతుల సితార" అంటూ సాగే పాట టీజర్‌ను విడుదల చేశారు. ఆ కొత్త పోస్టర్‌లో రష్మిక కత్తి, గన్‌తో వారియర్ లుక్‌లో కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తించింది. "బలమైన భావోద్వేగాలు నిండిన అందమైన ప్రేమకథతో రూపొందిన చిత్రమిది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్.



# సేతుపతి సరసన?

తన తదుపరి చిత్రం కోసం విజయ్ సేతుపతిని ఎంపిక చేసుకుని ఆశ్చర్య పరిచిన పూరి జగన్నాథ్... ఇప్పుడు మరో టాలెంటెడ్ నటిని తన ప్రాజెక్ట్ లోకి తీసుకున్నారని తెలు స్తోంది. అందానికి, అభినయానికి కేరాఫ్ అడ్రెస్ అయిన టబు.. పూరి చిత్రానికి సైన్ చేసిందని సమాచారం!!



# ఎన్టీఆర్‌తో పాట.. ఒత్తిడిగా ఉంది: హృతిక్

తనకెంతో ఇష్టమైన సహనటుడు కథానాయకుడు ఎన్టీఆర్ అన్నారు బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్. ప్రస్తుతం వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాని యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇది ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉండగా.. దీనికి సంబంధించి కొన్ని ఆసక్తికర విశేషాల్ని హృతిక్ రోషన్ ఓ వేడుకలో పంచుకున్నారు. "ఈ చిత్రంలో భాగమైనందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఒక్క పాట మినహా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. త్వరలో చేయనున్న ఆ పాట నాకు.. ఎన్టీఆర్‌కు మధ్య ఉండనుంది. దాని విషయంలో కొంచెం ఒత్తిడిగా ఉంది. ఎందుకంటే తారక్ గొప్ప నటుడు. ఆ పాటని నేను బాగా చేస్తానని ఆశిస్తున్నా. ఈ 'వార్ 2' పార్ట్:1 కంటే భారీగా.. మరింత అద్భుతంగా ఉండనుందని ప్రేక్షకులకు మాటిస్తున్నా. ఆగస్టు 14న ఈ చిత్రాన్ని చూసేందుకు నేనూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నా" అని హృతిక్ తెలిపారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో హృతిక్ రా ఏజెంట్ మేజర్ కబీర్‌గా కనిపించనుండగా.. వీరేంద్ర రఘునాథ్ అనే మరో శక్తిమంతమైన పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నట్లు సమాచారం.



# ప్రియమారా.. మౌనాల చాటు మాటలే తెలియదా!


ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి జంటగా నితిన్ - భరత్ సంయుక్తంగా తెరకెక్కించిన చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. మాంక్స్ అండ్ మంకీస్ సంస్థ నిర్మించింది. సత్య, మురళీధర్ గౌడ్, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 11న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర నాలుగో గీతాన్ని శనివారం విడుదల చేశారు. "ప్రియమార.. మౌనాల చాటు మాటలే తెలియదా" అంటూ సాగిన ఈ మెలోడీ పాటకు రథన్ స్వరాలు సమకూర్చగా.. రాకేందు మౌళి సాహిత్యమందించారు. శరత్ సంతోశ్, లిప్సిక సంయుక్తంగా ఆలపించారు. పాటలో ప్రదీప్ - దీపిక కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. "వినూత్నమైన ప్రేమకథతో రూపొందిన కుటుంబ కథా చిత్రమిది. వినోదంతో పాటు కథలోని మలుపులు అందర్నీ అలరిస్తాయి" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి కూర్పు: కోదాటి పవన్ కల్యాణ్, ఛాయాగ్రహణం: ఎంఎన్ బాలరెడ్డి.



# 'ముత్తయ్య' సినిమా కల

వయసు ఏడు పదులు. సినిమాల్లో నటించాలనేది కల. ఆ వయసులో తన కలని నెరవేర్చుకోవడం కోసం ఆ వృద్ధుడు చేసిన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'ముత్తయ్య' చూడాల్సిందే. త్వరలోనే ఈటీవీ విన్‌లో ప్రదర్శితం కానున్న ఈ సినిమాకి భాస్కర్ మౌర్య దర్శకత్వం వహించారు. వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. 'బలగం', 'బాపు' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న కె.సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణచంద్ర, మౌనిక బొమ్మ కీలకపాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై పురస్కారాల్ని సొంతం చేసుకుంది. నిర్మాతలు మాట్లాడుతూ "కంటెంట్ ప్రధానంగా సాగే ఓ గొప్ప చిత్రమిది. ఓ వృద్ధుడి కలని.. ఆ కల కోసం చేసిన ప్రయాణాన్ని ఎంతో స్ఫూర్తిదాయకంగా తెరపైకి తీసుకొచ్చారు దర్శకుడు భాస్కర్ మౌర్య. అసోసియేట్ నిర్మాత హేమంత్ కుమార్, ఛాయాగ్రాహకుడు, సహనిర్మాత దివాకర్ మణి చక్కటి సహకారం అందించారు. ఈటీవీ విన్ ఎన్నో క్లాసిక్ సినిమాల్ని స్ట్రీమింగ్ చేసింది. ఈ వేసవి చివర్లో 'ముత్తయ్య' ఈ వేదికపై సందడి చేస్తుంద"ని తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్.

# అక్షయ్ ఖన్నా అరంగేట్రం



ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCU)ను ప్రేక్షకులను పరిచయం చేసిన 'హను-మాన్' పాన్-ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంచైజీలోని మూడవ ప్రాజెక్ట్ "మహాకాళి". PVCUలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. RKD స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల 'చావా'లో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా "మహాకాళి" తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి!!

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,